నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేటు పాఠశాలలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ప్రభుత్వ సెలవు దినాల్లో సైతం ఈ ప్రాంతంలోని కొన్ని ప్రైవేటు పాఠశాలలు తరగతులను నిర్వహి స్తుండడం, ట్యూషన్లు, స్టడీ అవర్స్ వంటి పేర్లతో నిబంధనలను ఉల్లంఘించడం జరుగుతోందని అలాం టి పాఠశాలలపై విద్యాశాఖాధికారులు చట్టపర చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జమ్మలమడుగు ఏరియా కార్యదర్శి శరత్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక కార్యాల యంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిబందనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలను వెంటనే సీజ్ చేయాలని లేనిపక్షంలో తాము ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి లీలాకృష్ణతో పాటు మస్తాన్, లోకేష్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

చంద్రబాబును ప్రజాక్షేత్రానికి దూరం చేసేందుకు జగన్ కుట్ర

విశాలాంధ్ర-చెన్నూరు : ప్రజా నాయకుడు, పేదలపాలిటి పెన్నిధి మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసి ప్రజాక్షేత్రం నుండి దూరం చేసేందుకే జగన్ కుట్ర పన్నుతున్నారని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కల్లూరు విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన చెన్నూరులోని తెదేపా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ 74 ఏళ్ల వయస్సులో కనీస వసతులు లేకుండా అక్రమ అరెస్టు చేసి 34 రోజులుగా జైలుకే పరిమితం చేసిన జగన్‌రెడ్డి కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. ప్రతిపక్ష నాయకుడుగా 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తికి అదికాకుండా కనీసం వయస్సునైనా చూడకుండా ఆయనను ప్రజలకు దూరం చేసేందుకే కుట్ర పన్ను తున్నారన్నారు. చంద్రబాబు నెలరోజుల్లో 5 కేజీల బరువు తగ్గడం ఆందోళన కలిగిస్తోందని ఆయన ఆరోగ్యం క్షీణిస్తే బాధ్యత ఎవరిదని వారు ప్రశ్నించారు. తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్‌లో ఇదంతా కావాలనే చేస్తున్నారని జరుగుతున్న పరిణామాలను బట్టి స్పష్టంగా తెలుస్తోందన్నారు. నిన్న చంద్రబాబుకు పరీక్షలు చేసిన డాక్టర్లు కాకుండా జైలు సూపరింటెండెంట్ హెల్త్ రిపోర్టు ఇవ్వడం ఏంటని వారు ప్రశ్నించారు. ఆరోగ్య పరంగా సరిగా లేకపోయినా అన్ని విధాలా సీఐడీ అధికారులకు సహకరిస్తున్నారనిఇప్పటికైనా జగన్ తన ప్రవర్తన మానుకొని చంద్ర బాబు నాయుడి అక్రమ అరెస్టును తప్పు అని ఒప్పుకొని ప్రజాక్షేత్రంలోకి వచ్చేలా చర్యలు చేపట్టాలని లేకపోతే ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర రైతు సంఘం నాయకులు మల్లికార్జునరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇందిరెడ్డి శివారెడ్డి, సీనియర్ మైనార్టీ నాయకులు షబ్బీర్ హుసేన్, టౌన్ కన్వీనర్ ఆకుల చలపతి, యువ నాయకులు కల్లూరు ఓబుల్‌రెడ్డి, గౌస్‌పీర్, పాల్గొన్నారు.

ప్రతిభకు ప్రోత్సాహం తోడైతే పిల్లలు పిడుగులవుతారు

విశాలాంధ్ర-కాశినాయన : ఆ పిడుగులకు పదు ను పెడితే పథకాల పంట పండిస్తారు. తాడిపత్రి దగ్గరలోని నగరూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల లోని తొమ్మిదవ తరగతి విద్యార్థిని జ్యోత్స్న రాష్ట్ర స్థాయిలో పాల్గొనే ఖోఖో జట్టుకు ఎంపిక కావ డంతో మన వివేకానంద ఫౌండేషన్ సంస్థ భు జం తట్టి ప్రోత్సహించింది. ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు సానా శ్రీనివాసులు, విద్యార్థుల సమక్షంలో నిర్వహించారు.

అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు ఆపాలి::సీపీఐ

విశాలాంధ్ర-: బి కొత్తకోట: పట్టణం బెంగళూరు రోడ్డు నందు గల పెయింటర్స్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని,నగర పంచాయతీ అనుమతులు లేని అక్రమ నిర్మాణాలను ఆపాలని సిపిఐ నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనో హర్ రెడ్డి ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు.శుక్రవారం స్థానిక నగర పంచాయతీ కమిషనర్ కు ఆ పార్టీ ప్రతినిధి బృందం వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా ఎస్.మనోహర్ రెడ్డి, మండల నాయకులు జి రఘునాథ్ లు మాట్లాడుతూబీ కార్మికులు అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న పెయింటర్స్ కాలనీ నందు,గతంలో ప్రభుత్వం వారు తవ్వించిన బోరుబావి నందు విద్యుత్ మోటారుచెడిపోయిందని, పంచాయతీ సిబ్బంది సదరు మోటార్ ను మరమ్మతులు చేసి అమర్చకపోవడంతో నెల రోజులుగా మంచినీటి సమస్య అధికంగా ఉన్నదని,పంచాయతీ ట్యాంకర్ ద్వారా అందించే నీరు సరిపోవడం లేదన్నారు. అలాగే మురుగునీటి కాలువలు లేవని,వీధి దీపాలు రోడ్ల పరిస్థితి చాలా దారుణంగా ఉన్నదని అన్నారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్ కు సమర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు ఎం. అష్రఫ్ అల్లి,ఎస్.తంబయ్య శెట్టి,ఎం.చంద్రశేఖర్,ముడి. రామన్న పాల్గొన్నారు.

గర్భవతులకు పోషకాహారం అందించాలి:ఎంపీపీ



విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: అంగన్వాడి కేంద్రా ల ద్వారా గర్భవతులకు పోషకాహారాన్ని అందిం చాలని ప్రభుత్వం ప్రవేశ పెట్టే పోషకాహారాన్ని ప్రతి అంగన్‌వాడి కేంద్రాలలో తప్పనిసరిగ అందించాలని సూపర్‌వైజర్ ఆధ్వర్యంలో పర్యవేక్షణ ఉండాలని ఎంపీపీ వీరనారాయణ రెడ్డి పేర్కొన్నారు. మల్లెపల్లె జగ నన్నా సురక్షలో భాగంగా అంగన్వాడి వారు పోషకాహారం బాలింతలకు, గర్భవ తులకు అందించి వారికి పలు సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగ న్వాడి సూపర్‌వైజర్ శారదా వారి సిబ్బంది, మండల ప్రత్యేకాధికారి నరసింహారెడ్డి, ఎంపీడీఓ వెంగమునిరెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు శీలం రామగురివిరెడ్డి, జోగయ్య, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ నిత్య పూజస్వామి తలనీలాల వేలం పాట వాయిదా

విశాలాంధ్ర-సిద్దవటం : మండలంలోని వం తాటిపల్లె గ్రామ సమీ పంలోని లంకమల అభయారణ్యంలో వెల సిన శ్రీ నిత్యపూజ స్వామి ఆలయంలో కార్తీక మాసంలో భక్తులు స్వామి వారికి సమర్పించుకునే తలనీలాలు వేలపాటను వాయిదా వేసినట్లు ఆలయం ఈఓ మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఈ తలనీలాల వేలంపాట రూ. 2 లక్షల 30 వేలు పలికిందన్నారు. శుక్రవారం రంగనాయక స్వామి ఆలయంలో వేలం పాటను నిర్వహించగా రూ. 2 లక్షల 6 వేలు వరకు పాటాదారుల వేలం పాట పాడంటంతో పాటను వాయిదా వేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కడప దేవాదాయ శాఖ ఈఓ ఎ. శ్రీనివాసులు, ఆలయం చైర్మన్ కొండారెడ్డి, ఆలయ సిబ్బంది చంద్ర, పాటాదారులు తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు సభ్యులుగా కరీముల్లా



విశాలాంధ్ర-యర్రగుంట్ల : జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్‌గా ఎర్రగుంట్ల పురపాలికకు చెందిన షేక్ కరీముల్లాను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కరీముల్లా స్థానిక వైసీపీ మైనార్టీ విభాగంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ జమ్మలమడుగు ఎమ్మెల్యే డా. సుధీర్‌రెడ్డికి ముఖ్య అనుచరుడుగా గుర్తింపు పొందారు. గత దశాబ్ద కాలంగా రాజకీయ ప్రస్థానం కొనసాగించిన కరీముల్లాకు పదవి దక్కేలా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సిఫార్సు చేశారు. ఈ సందర్భంగా కరీముల్లా మాట్లాడుతూ తనపై విశ్వాసంతో పదవిని కేటాయించడంలో చొరవ చూపిన కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిల కు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తాన ని కరీముల్లా ఉద్ఘాటించారు. త్వరలో జరగబోవు ఎన్నికల్లో పార్టీ అభ్య ర్థుల విజయానికి శక్తి వంచన లేకుండా ప్రయత్నిస్తానని ప్రకటించారు.

ప్రతిపక్షాలపై నియంతలా వ్యవహరించడం తగదు: టీడీపీ

విశాలాంధ్ర-పీలేరు:- ఎంతఎదిగినా ఒదిగి ఉండాలన్న మాట మర్చిపోయి,ప్రతి పక్షాలపట్ల నియంతలా ప్రవర్తించడం,కక్షలు కార్పణ్యాలకు దిగడం ప్రతిపక్షాలను హింసించడం తప్ప సాధించింది ఏమిలేదని,జగన్ కు ఇక ఆర్నెల్లుపోతే అధికారం ఉంటుందో ఊడుతుందో అన్నభయంపట్టుకొందని,తెలుగుదేశంపార్టీ జాతీయప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి జగన్మోహన్ రెడ్డిపై మండిపడ్డారు.కిషోర్ కుమార్ రెడ్డి గుఱ్ఱం కొండలోని ఓ కార్యక్రమంలో పాల్గొని టీడీపీ నాయకులతో, కార్యకర్తలతో సమావేశం అయ్యారు.ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అరెస్ట్ వెనుక కక్ష సాధింపు చర్యలతో రాష్ట్రంలో వ్యవస్థలు, అధికార యంత్రాంగాన్ని ఉపయోగించు కొంటు న్నారనడానికి ఇదొక నిదర్శనమని సామాన్య ప్రజానీకానికి అర్థమైందని అన్నారు.రాజకీయాల్లో శాశ్వత మిత్రులు ఉండాలే కానీ శాశ్వత శత్రువులు గా చూడటం జగన్మోహన్ రెడ్డికు తగదని పగ, ప్రతీకారాలతో ఒరిగేదేమీ లేదనిఅన్నారు.చంద్రబాబుసాగునీటి ప్రాజెక్టుల సందర్శన నేపథ్యంలో అంగళ్ల కూడలిలో ఘటన చోటు చేసుకుంది. చంద్రబాబు ర్యాలీ అంగళ్ల కూడలి చేరుకోగానే అధికార పార్టీకు చెందిన ఫిర్యాదు దారులు, వైకాపా మద్దతుదారులు ఆయన కాన్వాయ్ పై రాళ్ల దాడిచేశారు.ఆక్రమంలోనే చంద్రబాబుకు ఆయన భద్రతా సిబ్బంది రక్షణగానిలిచారు.మొగుణ్ణికొట్టిమొరపెట్టు కొన్నచందంగా" వైకాపా వాళ్ళు దాడిచేసి తిరిగి టీడీపీ అదినేతతో సహా ఇతరనేతలపై కేసులు పెట్టారు.కనీసం ఈకేసులో ఫిర్యాదు దారులుతో సహా ఆయన అనుచరులకు ఎలాంటి గాయాలు కాకున్నా,ఓ మెడికల్ రిపోర్ట్ ను క్రియేట్ చేసి కేసులు బనాయించారని ఈకేసులో ఇప్పటికే న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసిందని, చంద్రబాబుపై మొదటి నిందితుడిగా కేసు నమోదు చేసారని న్యాయస్థానంలో ముందస్తు బెయిల్ లభించడంతో హర్షం వ్యక్తం చేశారు.న్యాయస్థానాల్లో వరుసగా చంద్రబాబుకు అనుకూలంగా తీర్పు రావడంతో జగన్మోహన్ స్కీమ్ పటాపంచలు కావడం ఖాయ మన్నారు.జనసేన,టీడీపీ కలిసి పోటీ చేస్తామన్న ప్రకటనతో వైకాపా నేతల గుండెల్లో గుబులు మొదలైందని ఆశలు అడు గంటాయని, చంద్రబాబు అక్రమ అరెస్ట్ తో ప్రజల్లో ఎగిసి పడుతున్న ఆగ్రహ జ్వాలలతో వైకాపా నేతలు కొట్టు కోపోవడం ఖాయమని.అధికార బలంతో విచ్చలవిడిగా ప్రతీకార చర్యలకు పాల్పడుతున్న వైకాపా అధికారం కోల్పోతే తమపరిస్థితి ఏంటని వైకాపా నేతల్లో కలవరం మొదలైందని అన్నారు.రేపు తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తే తమపరిస్థితి ఎలా ఉంటుందని అంతర్గత సంభాషణల్లో వైసీపీనేతల్లో అందోళన తీవ్ర స్థాయికి చేరినట్లు అనుమానంవ్యక్తపరిచారుఅక్రమకేసులు,వ్యక్తిగత కక్షలు,కక్షసాధింపు చర్యలతో అధికారం ఉంది అంటూ "పాడిందేపాటరా పాచిపళ్ల రాతరా" అంటూ ఆట మొదలు పెట్టిన వైకాపా ప్రభుత్వానికి తెలుగుదేశంపార్టీ తొందరలోనే ముగింపు పలుకుతుందని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో మాజీ సమాచారహక్కు చట్టం కమిషనర్ ఇంతియాజ్ అహ్మద్ టీడీపీ మండల అధ్యక్షులు జగదీష్,మాజీ సర్పంచ్ నౌషాద్, దద్దాల హరిప్రసాద్ నాయుడు, రంజిత్,జయసూరి,చెర్లోపల్లి హరి,శెట్టిపల్లి సర్పంచ్ వెంకటరమణ, యగ్బాల్,తదితరులు పాలల్గొన్నారు.

భార్యను హత్యచేసిన భర్తకు జీవిత ఖైదు..

విశాలాంధ్ర -మదనపల్లి/ రామసముద్రం: భార్యను హత్య చేసిన భర్తకు జీవిత ఖైదు విధిస్తూ శుక్రవారం మదనపల్లె ఏడీజే అబ్రహాం సంచ లన తీర్పునిచ్చారు. ఇందుకు సంబందించి రామసముద్రం పోలీసుల కథనం మేరకు వివరాలు.. రామసముద్రం మండలం, దిగువ బొంపల్లెకు చెందిన రెడ్డమ్మకు పదేళ్ల కిందట మదనపల్లె మండలం బొమ్మన చెరువు పంచాయతీ, టేకుల పాలెంకు చెందిన విశ్వనాథతో వివాహమైంది. ఈ క్రమంలో దంపతులు మదనపల్లెలో నివాస ముంటూ కూలి పనులతో జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో విశ్వనాథ కొద్ది రోజులుగా తన భార్యపై అనుమానం పెంచుకొని వేధిస్తుండడంతో దంపతుల మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఇదిలా వుండగా భార్యను హత్య చేయాలని విశ్వనాథ్ పథకం ప్రకారం 2015 డిసెంబరు15వ తేదీన భార్యను గొంతు నులిమి హత్య చేసి, అనంతరం రామసముద్రం మండలంలోని మర్రికుంటచెరువులో పడేశాడు. కాగా రెడ్డ మ్మ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టా రు. అయితే చివరికి భర్తే నిందితుడని తేలడంతో అతన్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఇందులో భాగంగా పూర్వాప రాలను పరిశీలించిన మదనపల్లి ఏడిజే అబ్రహాం నిందితుడిపై నేరారోపణ రుజువు కావడంతో జీవిత ఖైదు విధిస్తూ సంచలన తీర్పు చెప్పారు. అలాగే రూ.2 వేలు జరిమానా విధిస్తున్నట్లు తీర్పులో పేర్కొన్నారు.

ఉపాధ్యాయునికి ఘన సన్మానం

విశాలాంధ్ర - చెన్నూరు: ఎంపీపీ స్కూల్ తూర్పు హరిజనవాడ ఎంపీపీ స్కూల్ నందు అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అవార్డు గ్రహీత ఉపాధ్యాయులు పబ్బులేటి శ్రీనివాసులు కు పాఠశాల విద్యార్థులు , అలాగే గ్రామ ప్రజల సమక్షంలో గురువారం ఘనంగా సన్మానం చేయడం జరిగినది, ఈ సందర్భంగా తూర్పు హరిజన వాడ గ్రామ ప్రజలు మాట్లాడుతూ, ఉపాధ్యాయులు శ్రీనివాసులు తమ పిల్లలను సొంత బిడ్డల చూసుకుంటూ పిల్లలకు మంచి విద్యాబోధన తో పాటు క్రమశిక్షణ నేర్పించడం జరిగిందన్నారు, మంచి మనసున్న ఉపాధ్యాయ శ్రీనివాసులు సత్కరించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు, ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ సంఘంలో గౌరవ మర్యాదలు సంపాదించుకోవాలి చాలా కష్టపడాల్సి ఉంటుందని, అలాగే దానిని కాపాడుకోవడం కూడా ఎంతో అవసరమని ఈరోజు గ్రామ ప్రజలు తోటి ఉపాధ్యాయులు, నా విద్యార్థుల మధ్య ఈ సన్మానం జరగడం జీవితంలో నేనుమర్చిపోలేనని ఆయన భావోద్వేగంగా ప్రసంగించారు, ఈ కార్యక్రమంలో కొండపేట ప్రధానోపాధ్యాయులు టి రమణయ్య మరియు స్కూల్ కమిటీ చైర్మన్ రాజేశ్వరి మరియు సహోపాధ్యాయురాలు మున్నెమ్మ , విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

గోపికృష్ణ పాఠశాలలో ఘనంగా దసరా సంబరాలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణం లోని స్థానిక గోపికృష్ణ పాఠశాలలో నేటి నుండి విధ్యార్ధులకు దసరా సెలవులు ఉన్న నేపధ్యంలో విధ్యార్థిని, విద్యార్థులకు దసరా ప్రాముఖ్యతను తెలియజేయాలే ఉద్దేశంతో కళాశాల కరస్పాండెంట్ కోనేటి కృష్ణ ప్రదీప్‌రెడ్డి, కోనేటి సందీప్‌రెడ్డి, ప్రిన్సిపల్ గంగయ్య ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులచే ఘనంగా దసర సంబరాలు నిర్వహించారు. ఈ సంబరాల్లో విద్యార్థులు నవరాత్రులకు సంబంధిం చిన అమ్మవారి వేశాలంకరణతో అందరిని అలరించారు. విద్యార్థులు అమ్మవారి వేశధారణలో భరతనాట్యం, కూచిపూడి వంటి నృత్యాలతో ప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే దూషణలా? బీజేపీ

విశాలాంధ్ర -రాజంపేట: బిజెపి అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుపాటి పురం దేశ్వరిపై విమర్శ చేసే స్థాయి మీకు ఉన్నదా సజ్జల రామకృష్ణారెడ్డి అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల పార్లమెంట్ జిల్లా ఇంచార్జ్ పోతుకుంట రమేష్ నాయుడు అన్నారు. శుక్రవారంరాజంపేటలోని బిజెపి పట్టణ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనకు తెలియకుండానే ప్రతిపక్ష నాయకుడి అరెస్ట్ జరిగిందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంటున్నారంటే రాష్ట్రంలో పాలన ఎటువంటి దయనీయ పరిస్థితుల్లో ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు.మీకు తెలియకపోతే, మరి సిఐడి కి ఆదేశాలిస్తున్న ఆ అదృశ్య శక్తి ఎవరు అని ప్రశ్నించారు. వెకిలి మాటలకు, వికృత చేష్టలకు స్క్రిప్ట్ అందిస్తున్న ఆ అజ్ఞాత రచయిత ఎవరు అన్నారు.కరువు, కరెంటు కోత,సాగునీటి, విద్యుత్ నిర్వహణ చేయడం ఎలాగూ రాదని, సమయానికి ఉద్యోగులకి జీతాలివ్వడం అసలే గుర్తుండదన్నారు.పిల్లలకు పాఠ్యపుస్తకాలు, బాలింతలకు పోషకాహారం, పేదలకు ఇళ్లు, ప్రజలకు రహదారులు, బహుజనులకు సబ్ ప్లాన్ నిధులు, యువతకు ఉద్యోగాలు లాంటివి ఏవి ఇవ్వడం తెలియనప్పుడు,మీరు ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రానికి ఎందుకు జగన్ అని ప్రశ్నించారు . ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు, పట్టణ కార్యదర్శి పి రమణ, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పి సూర్యచంద్ర, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు బొజ్జ అభిరామ్, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, బిజెపి పట్టణం ఉపాధ్యక్షులు మాకం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మిట్స్‌లో రోడ్ సేఫ్టీ పై అవగాహన

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, మదనపల్లె కళాశాలలో రోడ్ సేఫ్టీ పై అవేర్నెస్ ప్రోగ్రాం ను ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదనపల్లె ఆర్ టి ఓ శివలింగయ్య పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరి శ్రేయస్సును కాపాడటానికి రహదారి భద్రత ముఖ్యం అని, అందరము రహదారి భద్రత ప్రమాణాలను పాటించడం చాలా ముఖ్యమని అన్నారు. వాహనాలు నడుపుతున్నప్పుడు లేదా సాధారణంగా పబ్లిక్ రోడ్లను ఉపయోగించినప్పుడు తప్పనిసరిగా అనుసరించాల్సిన సాధారణ నియమాలు చాలా ఉన్నాయి అని, సంకేతాలను తెలుసుకోవడం మరియు వాటికి శ్రద్ధ వహించడం ప్రతి ఒక్కరి ధర్మం అని అన్నారు. ఇది వాహనం నడుపుతున్న డ్రైవర్‌తో పాటు పాదచారులకు కూడా వర్తిస్తుంది అని అన్నారు. నడిచే వారు క్రాసింగ్‌లను ఉపయోగించడం చాలా ముఖ్యం. రాష్ట్రంలోని అన్ని నియమాలు మరియు చట్టాల గురించి తెలుసుకోవడం మరియు వాటికి కట్టుబడి ఉండటం కూడా చాలా అవసరం అని అన్నారు. ప్రతి ఒక్కరు మీ వాహనంతో రోడ్డుపైకి వచ్చే ముందు డ్రైవింగ్ లైసెన్స్ ద్విచక్ర వాహనదారులు హెల్మట్ తప్పని సరి అన్నారు. ఇంటి నుంచి కళాశాల కి, కళాశాల నుంచి ఇంటికి సమయానికి చేరుకోవాలనే ఉద్దేశంతో ఎక్కువ స్పీడ్‌తో వెళ్లేవారు కొందరైతే.. కాలినడకనే రోడ్లు దాటేస్తుండేవారు మరి కొందరు. ఎవరు ఎలా వెళ్లినా.. ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తే అందరూ కూడా తమతమ గమ్య స్థానాలకు క్షేమంగా చేరుకోవచ్చు, లేకపోతే లేనిపోని ప్రమాదాలు తప్పవు అని అన్నారు. చాలా మంది ఫోన్ మాట్లాడుతూ, ఎక్కడో ఆలోచిస్తూ, లేదా ఎక్కడున్నామనే విషయంపై ధ్యాస లేకుండా రోడ్లు దాటుతుంటారు. ఈ సమయాలలో వారు ప్రమాదాలకు గురయ్యే అవకాశం చాలా ఎక్కువ అని అన్నారు. రోడ్డు నిబంధనలను వదిలేసి నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల ఏటా ఎంతో మంది ప్రాణాలు వదులుతున్నారు. సహజ మరణాలతో పోలిస్తే, ప్రమాదాల్లో మరణిస్తున్న వారి సంఖ్యే ఎక్కువని, హెల్మెట్‌లను తప్పనిసరి చేయడం ద్వారా, సీటు బెల్టు ఉపయోగించడం వల్ల ప్రాణాలను రక్షించుకోవచ్చని ఎన్నో నివేదికలు తెలియజేస్తునాయిని, మనం అవి తప్పకుండా పాటిద్దాం అని అన్నారు. ఈ రోడ్ సేఫ్టీ పై మన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మనకు ఎన్నో సూచనలను ఇస్తున్నదని, వాటిని మనం పాటిదాం అన్నారు. కార్యక్రమం లో ముదివేడు ఎస్.ఐ ముబీన్ తాజ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. సి. యువరాజ్, యెన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ రాజేష్ విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

వాక్ ఫర్ ఫ్రీడమ్ కార్యక్రమన్ని విజయవంతం చేయండి

షీ సంస్థ అధ్యక్షురాలు డా.పి.వి.యెస్.లక్ష్మీ

విశాలాంధ్ర-పీలేరు:- ఏ21 మరియు మూమెంట్ ఇండియా వారి సౌజన్యంతో గ్రామ జ్యోతి సొసైటీ వారి సూచనల మేరకు షీ సంస్థ ఆధ్వర్యం లో పీలేరు లో వాక్ ఫర్ ఫ్రీడమ్ అనే కార్యక్రమాన్ని అక్టోబర్ 14వ తేదీ పీలేరు లోని వివేకానంద సర్కిల్ నుండి ఆర్.టి.సి.బస్టాండు వరకు స్వేచ్ఛ కోసం నడక అనే బహత్తర సైలెంట్ వాక్కును నిర్వహిస్తున్నామని షీ సంస్థ అధ్యక్షురాలు డా.పి.వి.యెస్.లక్ష్మీ న్యాయ సలహా దారులు డాక్టర్ రాయల సుధాకర రాయలుతెలియజేసారు.ఈ కార్యక్రమానికి అందరూ విచ్చేయాలని కోరుతున్నామని అన్నారు.ఇది స్వాతంత్రం కోసం మేము నడిచే నడక న్యాయం మరియు మానవ గౌరవం కోసం నడిచే నడక ఆశ మరియు పునరుద్దరణ కోసం నడిచే నడక ప్రతి అడుగులో బానిసత్వాన్ని నిర్మూలిస్తాం బానిసత్వం లేని ప్రపంచం సాధ్యమే మానవ అక్రమ రవాణా జీవితాలను నాశనం చేస్తున్న స్వేచ్ఛకు అంతిమ గెలుపు ఉంటుందని మాకు తెలుసు ప్రతి ఒక్క అడుగుతో అనేక మందిని చేరుకోవడం మేము చూస్తాం ప్రతి ఒక్క అడుగుతో అనేకమంది బాధితులు రక్షింపబడటం మేము చూస్తాం ప్రతి ఒక్క అడుగుతో మేము మరిన్ని ప్రాణాలుపునరుద్దరించడానికి చూస్తాం బానిసత్వం ఇప్పటికీ ఉంది కానీ మేము దానిని ప్రతి చోట మరెప్పటికీ రద్దు చేస్తాం ప్రస్తుత 21 శతాబ్దంలో కూడా బానిసత్వం ఇంకా ఉంది నీలాంటి మరియు నాలాంటి వ్యక్తులు వస్తువులుగా కొనబడుతున్నారు మరియు విక్రయించబడుతున్నారు ఇదే నగరంలోని మరియు ఇదే దేశంలోని నీవంటి నా వంటి వ్యక్తులు కానీ నీవు మరియు నేను ఈరోజు ఇక్కడ ఉన్నాం 2021 లో పార్టీ నైన్ పాయింట్స్ మిలియన్ మంది ప్రజలు ఆధునిక బానిసత్వంలో జీవిస్తున్నారని ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ నివేదించింది వీరిలో 27.6 మిలియన్ల బలవంతపు శ్రమతో ఉన్నారు. ఇందులో 6.3 మిలియన్ మిలియన్లు బలవంతపు వాణిజ్య లైంగిక దోపిడీకి గురవుతున్నారు బలవంతపు వాణిజ్య లైంగిక దోపిడీకి గురైన వారిలో 4.9 మిలియన్ల మంది మహిళలు మరియు బాలికలు ఉన్నారు హ్యూమన్ ట్రాక్ ఇంకో గురయ్యే బాధితులు ఏ వయసు లింగవారైనా మరియు ప్రపంచంలో ఎప్పటినుండి అయినా కావచ్చు అని యునైటెడ్ డ్రగ్స్ అండ్ క్రైమ్ క్రైమ్ కార్యాలయం తెలిపింది 148 దేశాల నుండి డేటాను సంకలనం చేస్తూ వ్యక్తుల అక్రమ రవాణాపై 20 20 గ్లోబల్ నివేదిక ప్రకారం మానవ క్రమ రవాణా యొక్క ప్రాథమిక లక్షణాలు శ్రీ బాధితులు ప్రపంచవ్యాప్తంగా గుర్తించబడిన ప్రతి మూడు మంది బాధితుల్లో ఒకరు చిన్నారులే ఉన్నారు బాలికలు ప్రధానంగా లైంగిక దోపిడీకుకి కొరకు వాడబడుతున్నారు మరి ఈ అబ్బాయిలు బలవంతపు శ్రమ కొరకు వాడబడుతున్నారు మానవ అక్రమ రవాణా వెనుక సెక్స్ వెట్టిచాకరి అవయవాలు గృహహింస బలవంతపు వివాహం సైనికత్వం మొదలైన వాటి కోసం దోపిడీ చేస్తున్నారు మానవ క్రమ రవాణా బెదిరింపు లేదా శక్తి యొక్క ఉపయోగం మోసం బలవంతం అధికార దుర్వినియోగము లేదా దుర్బలత్వం సిమెంట్ ట్రాఫికింగ్ అనేది ఒక ప్రపంచవ్యాప్తమైన నేరం ఇది వ్యక్తులతో వ్యాపారం చేయిస్తుంది మరియు వారిని లాభం కోసం దోపిడీ చేస్తుంది ఇది మూడు ప్రధానం మూలకాలను కలిగి ఉంటుంది ఉమెన్ ట్రాఫిక్ గురైన వారు హెల్ప్ లైన్ నెంబర్లను గుర్తుపెట్టుకోవాలి 1098 181 లోని అన్నారు.

కేంద్ర మంత్రి వర్గ నిర్ణయంతో రాయలసీమకు తీవ్ర నష్టం

విశాలాంధ్ర-కడప రూరల్ : కృష్ణా జలాల వివాదాలపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రా లకే పరిమితం చేస్తూ కేంద్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయంతో రాయలసీమ ఎడారిగా మారుతుందని తక్షణమే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బి. దస్తగిరి, నగర అధ్యక్షులు శివ నాగేంద్ర, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి శివ లు డిమాండ్ చేశారు. దీనిపై శుక్రవారం యోగివేమన విశ్వవిద్యాలంలో విద్యార్థులతో కలిసి ఆందోళనలు చేశారు. ెలంగాణా లో ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర మంత్రి వర్గం బ్రిజేష్ ట్రిబ్యునల్ తీర్పును అమలు చేయాలని నిర్ణయించడం రాయలసీమ కు మరణం శాశనం లాంటిదని అన్నారు. ఇప్పటికే వర్షపాతము తక్కువగ ఉండడం, సరైన సాగునీటి ప్రాజెక్ట్ లు లేకపోవడం వలన రాయలసీమలో కరువులతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, నీటి కొరత వలన వ్యవసాయం లేక, పరిశ్రమలకి నీటి లభ్యత లేక ఇక్కడ పరిశ్రమలు కూడా నెలకొల్పలేని పరిస్థితి అని అన్నారు. దీని వలన చదువుకున్న యువత సరైన ఉద్యోగాలు లేక వలసలు వెళుతున్నారని, ఇక్కడ ఇంజనీరింగ్, డిగ్రీ, ఎంబిఏ, ఎంసిఏ, పీజీ లు చేసి గల్ఫ్ దేశాలకు, బెంగళూరు, హైదరాబాద్ కు ఉపాధి కోసం వలసలు వెళు తున్నరన్నారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మంత్రి వర్గ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళనలు ఉదృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం నగర నాయకులు చంద్ర, మహేశ్వరెడ్డి, కిరణ్, మహీంద్రా తదితరులు పాల్గొన్నారు.

వృద్దులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం అక్క యపల్లెలోని వికాస్ హైస్కూల్ విద్యా ర్థుల లో చదువుతో పాటు సామాజిక బాధ్యత నేర్పించాలని, పిల్లలకు దూరమై అనాధ వృద్ధా శ్రమంలో జీవనం సాగిస్తున్న అవ్వ తాతలకు మనోధైర్యం నింపాలని పిల్లలకు వాళ్లు పడే బాధ తెలియచేయాలని నేపథ్యంలో విద్యార్థులను ఆజాద్ నగర్ లో ఉంటున్న బృంద్ర వృద్ధాశ్రమాన్ని సందర్శించడం జరిగింది. స్కూల్ విద్యార్థులు అవ్వ తాతలతో సంతోషంగా మాట్లాడుతూ వాళ్ల పడే మనోవేదనను విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ను చూసి అవ్వతాతలు వాళ్ళ ముని మనవళ్లను తలుచుకుంటూ సంతోషించారు. ఈ ఫీల్డ్ ట్రిప్ వలన విద్యార్థులలో వారి యొక్క తల్లి దండ్రుల మీద ప్రేమ అభిమానాలు పెరుగుతాయని పిల్లలు పెద్దయ్యాక వాళ్ళ తల్లిదం డ్రులను వదిలేయడానికి ఇష్టపడకుండా ఉండేదానికి ఈ కార్యక్రమం చేపట్టామని స్కూల్ కరస్పాండ్ వికాస్ హరికృష్ణ తెలియజేశారు. స్కూల్ కరస్పాండ్ వికాస్ హరికృష్ణ, విద్యార్థులు వృద్ధులకు పండ్లు బ్రెడ్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు.

ట్రిబుల్ ఐటీలో మేరా మట్టి-మేరా దేశ్

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె మండలం ఆర్కేవ్యాలీ ట్రిపుల్ఐటీ కళాశాల లో శుక్రవారం మేరామట్టి - మేరా దేశ్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ప్రధాని మోదీ పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు డైరెక్టరు సంధ్యారాణి తెలిపారు. ఎస్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పలు ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్ రత్నకుమారి, ఆర్థిక అధికారి కోటేశ్వరి, మధుసూదన్ పాల్గొన్నారు.

వాసవి కన్యక పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్: కడపనగరంలో అమ్మవారి శాలలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యం బాగుండాలని శుక్రవారం అమ్మవారికి ప్రత్యేకమైన పూజలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ నవరాత్రులు సందర్భాన్ని పురస్కరించుకొని మన ప్రియతమ నాయకులు నారా చంద్రబాబు నాయుడు సకల ఆరోగ్యాలతో వారి కుటుంబ సభ్యులు ఆయువు ఆరో గ్యాలతో, సుఖ, సంతోషాలతో, జీవించాలని అమ్మవారిని అభిషేకిం చారు. అంతేకాకుండా రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలన అంతం కావాలని నారా చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రి అయి పేద ప్రజలకు ఎల్లవేళలా అన్ని విధాలుగా సుఖ సంతోషాలతో ఆయువు ఆరోగ్యాలతో ఉండాలని కూడా అమ్మవారు తల్లిని పూజిం చారు. తొందరలో నారా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యం వలె విడుదలై బయటకు వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలంకనపల్లి సింగిల్ విండో మాజీ అధ్యక్షులు మన్మోహన్ రెడ్డి ,తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, నగర తెలుగు యువత అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్ , రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి నజీర్ అహ్మద్, సిటి నగర ఉపాధ్యక్షులు కొండ సుబ్బయ్య, పాలకొండ దేవస్థానం మాజీ చైర్మన్ ఓబుల్ రెడ్డి, అలంకాన్ పల్లె మాజీ వార్డు నెంబర్ జయరాం రెడ్డి, నగర సిటీ ఉపాధ్యక్షులు మరియు ప్రముఖ న్యాయవాది లింగాల శివశంకర్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కోవెలకుంట్ల శ్రీనివాసులు, 36 డివిజన్ ఇన్చార్జి ఆదిల్, నగర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇమ్రాన్, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాజర్ అలీ, మహిళ నాయకురాలు,కడప నగర మహిళా మాజీ అధ్యక్షురాలు చిప్పగిరి మీనాక్షి, అరుణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పేదల వద్దకే మెరుగైన వైద్యం



విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : పేదల చెంతకు మెరుగైన వైద్య సేవలు అంద జేయడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డెయ్య లు పేర్కొన్నారు. శుక్రవారం మండలం లోని లక్కిరెడ్డిపల్లె జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఎంపీటీసీ దస్తగిరి ఉపసర్పంచ్ రాజారెడ్డిల అధ్యక్షతన నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి వారు ఇరువురు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మద్దిరేవు ల సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీని మరింత మెరుగుపరిచి ప్రతి పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందేలా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కో అప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్ , గంగమ్మ ఆలయ చైర్మన్ నర్సింహారెడ్డి , ఉప సర్పంచ్ రాజా రెడ్డి , ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ విజయ భాస్కర్ , సుబ్బారెడ్డి , మాజీ ఎంపీపీ రెడ్డయ్య , ఎంపీడీవో వెంకట రమణారెడ్డి, ఎం. ఈ.వో. చక్రే నాయక్, వెంకటసుబ్బయ్య,సభ్యులు సయ్యద్ అమీర్, ఎంపిటిసి దస్తగిరి, ఉప సర్పంచి రాజారెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ విజయ భాస్కర్, గంగమ్మ ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి, సర్పంచులు గడ్డం కళ్యాణి ప్రభాకర్ రెడ్డి, శిద్దక నాగిరెడ్డి, వార్డు మెంబర్లు కాజా, సైమన్, రవి ఆచారి, జాకీర్, అబ్దుల్ నభి, సాహెబ్, యిస్మయిల్, బాబ్జాన్, శ్రీనివాసులు, పురుషోత్తం, హరికృష్ణ, రవి ఉన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా



రూ.32కోట్ల వంతెన నిర్మాణానికి మోక్షం ఎప్పుడు : ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: ముఖ్యమంత్రి జగన్ ప్రాతినిధ్యం వహిస్తున్న వేంపల్లె మండలంలోని తువ్వపల్లి-వేంపల్లె గ్రామాల మధ్య పాపాఘ్ని నదిపై రూ.32కోట్ల నిర్మించతలచిన వంతెన నిర్మాణానికి మోక్షం ఎప్పుడని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి ప్రశ్నించారు. పులివెందుల పట్టణంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇక్కడ పాపాఘ్ని నదిపై వంఎన నిర్మాణానికి ప్రధానమంత్రి గ్రామ సడక్‌యోజన కింద కేంద్రం 2018 అక్టోబరులో పనులు ప్రారంభమయ్యాయన్నారు. ఐదేళ్ల కాలం పూర్తయినా 30శాతం పనులు కూడా సాగలేదంటే ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ ఎలా ఉందో స్పష్టమవుతోందన్నారు. ప్రతి నెలా పులివెందుల ప్రాంత అభివృద్ధిపై సీఎం సమీక్షిస్తున్నారని, మరి ఈ విషయం సీఎం జగన్‌కు తెలియదా అని ప్రశ్నించారు. ఇక కలెక్టరు కూడా ప్రతి మంగళవారం పులివెందులకు వస్తూ అభివృద్ధి పనుల పరోగతిపై సమీక్ష నిర్వహిస్తున్నారన్నారు. పూర్తిస్థాయి నిర్మాణానికి నోచుకోని వంతెన గురించి కలెక్టరుకు తెలియదా లేక ఒక్కసారైనా పరిశీలించారా అంటూ ప్రశ్నించారు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టరుపై ఎందుకు చర్యలు తీసుకోలేదో సంబంధిత అధికారులే సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. 30శాతం పనిలో చేయని పనికి బిల్లు చేసి డబ్బులు కాజేశారని ఆయన ఆరోపించారు. ఈ సీఎం సొంత నియోజకవర్గ పరిధిలోని దుస్థితి ఇలా ఉంటే మిగిలిన ప్రాంతాలల్లో పరిస్థితి ఎలా ఉందో స్పష్టమవుతోందన్నారు. ఏళ్ల తరబడి వేంపల్లె-తువ్వపల్లి గ్రామాల నడుమ వంతెన పూర్తికాకపోవడంతో ఆ రెండు గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే కాంట్రాక్టరుపై చర్యలు తీసుకోవాలని, ఇతర ప్రాంతాలల్లో ఈ సంస్థ పనులు జరుగుతుంటే కేంద్రం జోక్యం చేసుకుని బిల్లులు ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంపై ప్రధానమంత్రి, గ్రామీణాభివృద్ధిశాఖకు ఫిర్యాదు చేస్తామని రామగోపాల్‌రెడ్డి వెల్లడించారు.

కాంగ్రెస్ గెలుపునకు కృషి

విశాలాంధ్ర-వేంపల్లె: వచ్చే ఎన్నికల్లో పులివెందుల అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు కె తిరుపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మండల నాయకుడిగా ఉన్న తనకు నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడిగా అదనపు బాధ్యతలు అప్పగించారన్నారు. తనకు అప్పగించిన పదవి పట్ల బాధ్యాతయుతంగా వ్యవహరిస్తానని, అందుకు నియోజకవర్గ స్థాయిలో కాంగ్రెస్‌పార్టీ కేడర్ మరింత పటిష్టపరచేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. అందరినీ కలుపుకుని పార్టీ విజయం కోసం సంపూర్ణ సహకారం అందిస్తానని తిరుపాల్‌రెడ్డి తెలిపారు. తనకు కమిటీ సభ్యుడిగా నియమించేందుకు సహకరించిన అందరికీ అభినందనలు తెలిపారు.

క్రమశిక్షణతో చదవాలి

విశాలాంధ్ర-పులివెందుల: ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదవాలని జెఎన్‌టియు ప్రిన్సిపల్ వసుంధర పేర్కొన్నారు. స్థానిక జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంట్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులపై తల్లిదండ్రులు ఎన్నో ఆశలు నింపుకుంటారని, వారి ఆశలు నెరేర్చాల్సిన బాద్యత ప్రతి విద్యార్థిపై ఉందన్నారు. ఇక్కడ విద్యార్థులకు అన్ని రకాల వసతులు ఉన్నాయన్నారు. 2006లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఇక్కడ ఇంజనీరింగ్ కళాశాలను ప్రారంభించారన్నారు. మంచి ప్రయోజకులుగా మారితే అటు తల్లిదండ్రులకు ఇటు కళాశాలకు పేరు ప్రఖ్యాతులు తెచ్చినవారవుతారన్నారు. ఈ సందర్భంగా ఆర్-23 రెగ్యులర్ సిలబస్‌పై వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సూర్య నారాయణరెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అన్ని డిపార్ట్‌మెం టుకు సంబంధించిన విభాగాధిపతులు, పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-లింగాల: ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ భారత్‌ను సద్వినియోగం చేసుకోవాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వంగల శశిభూషణంరెడ్డి కోరారు. లింగాలలో కిమ్ససవేరా ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన వైద్యశిబిరం ప్రారంభం అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోని ఒక్క పౌరుడు ఆరోగ్యవంతమైన జీవితాన్ని అనుభవించాలే లక్ష్యంతో ప్రధాని మోదీ నేతృత్వంలో ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఈ పథకం ద్వారా ఆరోగ్య సమస్యలు ఎదురైన ప్రతి ఒక్కరికీ రూ.5లక్షల వరకు కేంద్రం ఆర్థికసాయం అందజేస్తుందన్నారు. ఈ పథకమే కాకుండా దేశ ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు కేంద్రం ప్రవేశపెట్టిందని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తేరా మహేశ్వర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్, బిజెవైఎమ్ నాయకులు పవన్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు విజయ్, ఎస్సీ మోర్చా ఆఫ్ అధ్యక్షుడు శ్రీరాములు, విష్ణు, వలి, రాజగోపాల్ పాల్గొన్నారు.

టీపీఓగా శారద

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పట్టణ ప్రణాళికా విభాగం అధికారినిగా (టీపీఓ) శారదను నియమిస్తూ మున్సిపల్ ఉన్నతాధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ ఇన్‌ఛార్జి టీపీఎస్‌గా విధులు నిర్వహిస్తున్న ఇందిరను బదిలీ చేయడంతో శారదను నియమి స్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు ఆమె బాధ్యతలు స్వీకరించనున్నారు.

‘జగన్’ది రాక్షసానందం

-చంద్రబాబుకు అధునాతన వైద్యం అందించాలి

:టీడీపీ ఇన్‌ఛార్జి భూపేష్ ధ్వజం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుండా పైశాచిక ఆనందం ప్రదర్శిస్తోందని, విపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయిస్తూ కక్ష సాధిస్తోందని జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ తెదేపా బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి ధ్వజమెత్తారు. నియోజకవర్గ కేంద్రమైన జమ్మలమడుగు పాతబస్టాండు గాంధీ కూడలిలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రజా క్షేత్రం నుంచి దూరం చేసేందుకు ప్రభుత్వం విశ్వప్రయత్నాలు చేస్తోందని దుయ్యపట్టారు. చంద్రబాబు బయట ఉంటే గెలవలేమన్న భయం జగన్‌కు పట్టుకుందన్నారు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని తక్షణమే కార్పొరేట్ వైద్యం అందించాలని భూపేష్ డిమాండ్ చేశారు. జైలులో సైతం కనీస వసతులు కూడా లేకపోవడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు. చంద్రబాబు అనస్వస్థతకు గురయ్యే వరకు జైలు అధికారులు ఏం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ వైద్యుల ద్వారా అందిస్తున్న మందులు దుష్ప్రభావం చూపిస్తే బాధ్యులెవరని భూపేష్ నిలదీశారు. రిటైర్డ్ జడ్జి ఆధ్వర్యంలో చంద్రబాబుకు వైద్య సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. చంద్రబాబును జైలులో ఉంచి జగన్ రాక్షసానందం పొందుతున్నారని త్వరలోనే భారీ మూల్యం చెల్లించుకోకతప్పదని భూపేష్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ధర్మం పక్షాన నిలవాలని ఆయన వినతి చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ చదిపిరాళ్ల శివనాథరెడ్డితో పాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, నాయకులు, పాల్గొన్నారు.

పోలీస్ శాఖలో అక్రమాలకు పాల్పడే వారిపై జిల్లా ఎస్పీ సీరియస్

విశాలాంధ్ర-కడప : పోలీస్ శాఖలో అక్రమాలకు, అవినీతికి పాల్పడే సిబ్బందిపై జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ కొరడా ఝుళిపిస్తున్నారు. తప్పులు చేసే వారిని వదిలే ప్రసక్తే లేదని కఠినంగా వ్యవహరిస్తూ చర్యలు తీసుకుంటున్నారు. పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ బి. నరసింహారెడ్డి, హెూం గార్డ్ జి.రవికుమార్‌లపై పులివెందుల పోలీస్ స్టేషన్ లో 484/2023 గా క్రిమినల్ కేసు నమోదు చేయడంతో పాటు వారిని విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. వీరిద్దరూ ఓ వ్యక్తి ని బెదిరించి బలవంతపు వసూళ్లకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలపై విచారించి వాస్తవం అని నిర్ధారణ కావడంతో వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి వారిరువురిని విధుల నుండి సస్పెండ్ చేశారు. క్రమశిక్షణకు మారు పేరైన పోలీస్ శాఖలో సత్ప్రవర్తనతో విధులు నిర్వహించాలని, ఏ మాత్రం విధుల్లో అలసత్వం వహించినా, అక్రమ వ్యవహారాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ హెచ్చరించారు.

శ్రీసాయి స్కూల్‌లో ఘనంగా ముందస్తు దసరా వేడుకలు

విశాలాంధ్ర- సిద్దవటం : సిద్దవటం మేజర్ గ్రామ పంచాయతీ బ్రాహ్మణవీధిలో ఉన్న శ్రీ సాయి స్కూలు నందు ముందస్తు దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరెస్పాండెంట్ అయిన పోలు వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ హిందువులకు ముఖ్యమైన పండుగ దసరా అని 9రోజులు జరిగే దేవి నవరాత్రి ఉత్సవాలను దసరా అని పిలుస్తామని, పూర్వం మహిషాసురుడు అనే రాక్షసురుడిని దుర్గాదేవి 9రోజులు యుద్ధం జరిపి 10 వ రోజున వాడిని సంహరించింది ఈ విజయానికి చిహ్నంగా విజయదశమి జరుపుకుంటాము. అదేవిధంగా రామాయణగాధ ప్రకారం రాముడు రావణాసురుడిని సంహరించిన రోజుగా పరిగణిస్తారు అని , 9రోజులలోమొదటి రోజు బలాత్రిపుర సుందరి, 2వ రోజు గాయత్రి దేవి, 3వ రోజు అన్నపూర్ణాదేవి, 4వ రోజు కాత్యాయని దేవి, 5వ రోజు లలితా దేవి, 6వ రోజు శ్రీ లక్ష్మీదేవి , 7వ రోజు మహా సరస్వతి దేవి , 9వ రోజు రాజరాజేశ్వరి దేవి అలంకారాలతో దర్శనమిస్తుంది అని చాలా చక్కగా దసరా విశేషాల గురించి పిల్లలకు తెలియచేసారు. పిల్లలు అమ్మవారు వివిధ వేషధారణలో వచ్చి చూపరులను అలరించారు,అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ రేవతి దేవి మరియు ఉపాధ్యాయా బృందం పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

జగనన్న కాలనీ రోడ్ల పరిశీలన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక ప్రొద్దుటూరు రోడ్డు వై జంక్షన్ సమీపంలోని జగనన్న కాలనీకి వెళ్లే ప్రధాన రహదారిని శుక్రవారం మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్దన్‌రెడ్డి పరిశీలించారు. అధ్వాన్నంగా ఉన్న ఈ రహదారిని రూ.4లక్షలతో బాగుచేసేందుకు నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో చైర్మన్ హౌసింగ్ ఏఈ రామకృష్ణ, మున్సిపల్ ఏఈ సురేష్‌తో కలిసి పరిశీలించారు. చైర్మన్ వెంట కౌన్సిలర్లు మహ్మద్‌ఆలీ, కల్లూరు చంద్ర ఓబుల్‌రెడ్డి కూడా ఉన్నారు. పనులను వెంటనే పూర్తి చేయడం ద్వారా వాహనాల రాకపోకలకు సౌకర్యం కల్పించాలని చైర్మన్ ఆదేశించారు.

పోస్టుగ్రాడ్యుయేట్‌లో ప్రతిభ కనబరిచిన వారికి అభినందన

విశాలాంధ్ర -కడప : ఇటీవల అక్టోబరు 6,7, 8 తేదీల్లో విశాఖపట్నంలో అనస్థీషియా రాష్ట్ర సదస్సు జరిగింది. రాష్ట్ర నలుమూలల నుంచి 34 మెడికల్ కాలేజీల నుంచి 1100 మంది ప్రతినిధులు, పొరుగు రాష్ట్రాల నుంచి పాల్గొన్నారు. కడప ప్రభుత్వ వైద్య కళాశాలలో అనస్థీషియా పోస్ట్ గ్రాడ్యుయేట్లు అనూహ్యంగా ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎన్. మోనికా ,రెండవ సంవత్సరం పోస్ట్ గ్రాడ్యుయేట్ 334 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్‌లలో పోస్టర్ ప్రజెంటేషన్‌లో మొదటి స్థానంలో నిలిచారు. మొదటి సంవత్సరం పోస్ట్ గ్రాడ్యుయేట్ సంధ్యా రాణి బోధనా శాస్త్రంలో రెండవ స్థానంలో, క్విజ్ పోటీలో మూడవ స్థానంలో నిలిచారు.పోస్ట్ గ్రాడ్యుయేట్లు వారి అద్భుతమైన ప్రదర్శన కోసం మా ప్రిన్సిపాల్ డాక్టర్ సురేఖ అభినందించారు.

చంద్రబాబు ఆరోగ్యంపై దాక్టర్లు తప్పుడు రిపోర్ట్స్ మానుకోవాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : టీడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యం పై తెలుగు ప్రజలందరూ ఆందోళన చెందుతున్నారనీ డాక్టర్లు తప్పుడు రిపోర్ట్స్ యివ్వడం మానుకోవాలని టిడిపి పొలిట్ బ్యూరో సబ్యులు ఆర్. శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నివాస కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యం విషయంలో డాక్టర్లు, పోలీసుల పైన సిఎం జగన్ మోహన్ రెడ్డి ఒత్తిడి తెచ్చి రాక్షస ఆనందం పొందుతున్నాడు అన్నారు. చంద్రబాబు నాయుడును మానసికంగా, శారీరకంగా హింసించి టిడిపి పార్టీని నిర్వీర్యం చేయాలని అనుకుంటున్నాడన్నారు. జగన్మోహన్ రెడ్డి కి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయనీ తెలుసుకోవాలన్నారు. కాబట్టి చంద్రబాబు నాయుడు ను తక్షణమే ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన తెలిపారు.

పోరుమామిళ్ల స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : జిల్లాలోని మైదుకూరు సబ్-డివిజన్ పరిధిలోని పోరు మామిళ్ల పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పరిసరాలు పరిశీలించారు. ఆవరణలో పచ్చదనం పెంపొం దించాలని, ఆహ్లాదకరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. స్టేషన్ ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచనలు చేశారు.. అనంతరం రికార్డులను పరిశీలించారు. దొంగతనాలు అరికట్టేందుకు గస్తీ ముమ్మరం చేయాలని ఆదేశించారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారుల సమన్వయంతో నాటుసారా, అక్రమ మద్యంపై దాడులు ముమ్మరం చేయాలని ఆదేశించారు.‘దిశ’ రిసెప్షన్ సెంటర్ ను పరిశీలించారు. ట్రాఫిక్, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, వాహనదారులకు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జిల్లా ఎస్పీ వెంట సి.ఐ చిరంజీవి, ఎస్.ఐ మల్లికార్జున రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

జగనన్న కాలనీ గృహాల పరిశీలన

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలో నిర్మాణదశలో ఉన్న జగనన్న కాలనీ గృహాలను శుక్రవారం ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణశాఖ ఓఎస్డీ రామచంద్రారెడ్డి పరిశీలించారు. అనం తరం ఆయన గృహ నిర్మాణశాఖ అధికారులతో కాలనీ గురించి సమీక్షించారు. వీలైనంత త్వరలో గృహాలను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో గృహ నిర్మాణశాఖ వీడీ కృష్ణయ్య, డీఈ వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

ఏక్‌భారత్ కోసం అమృత కలశయాత్ర

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఏక్‌భారత్-శ్రేష్ఠ భారత్ కోసం అమృత కలశం యాత్ర నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వైస్ ప్రిన్సిపల్ నాగేంద్ర తెలిపారు. ఆయన మాట్లాడుతూ వివిధ గ్రామాల నుంచి విద్యార్థులు తీసుకొచ్చిన మట్టిని సమకూర్చి మట్టి ప్రాధాన్యతను వివరించామన్నారు. విద్యార్థుల ఆధ్వర్యంలో కలశాన్ని సిద్దంచేసి పంచాయతీ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించామన్నారు.ర్యాలీలో స్వచ్ఛభారత్, మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలని నినాదాలు చేశారు. అనంతరం ఎన్ఎస్ఎస్ యూనిట్ కో ఆర్డినేటరు ఓబులరెడ్డి, విద్యార్థులు కలిసి కలశాన్ని ఎంపీడీఓ మల్లికార్జునరెడ్డికి అప్పగించారు. మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాన్ని వివేకానంద కలాశాల విద్యార్థులు చేపట్టడం అభినందనీయమన్నారు. దేశ ఐక్యతను సౌభ్రాతత్వాన్ని పెంపొందించే కార్యక్రమంలో ఒక భాగమన్నారు.ఆ తర్వాత అందరూ కలిసి పంచప్రాణ్ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ మల్లేశ్వరమ్మ, డాక్టర్ నాగలక్ష్మిదేవి, శ్రీనివాసుల, రాజారెడ్డి, రాధిక, ప్రసాద్, తేజేంద్రలు పాల్గొన్నారు.

యాదాలలో ముందస్తు దసరా వేడుకలు

విశాలాంధ్ర -వల్లూరు : మండల కేంద్రంలోని శ్రీ యాదాల శేషగిరి మెమోరియల్ పాఠశాల నందు ముందస్తు దసరా వేడుకలు నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ వంకదార ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం పాఠశాల నందు విద్యార్థులు అమ్మవారు వేషధారణలో అలరించారు. అనంతరం విద్యార్థులు నృత్యాలతో, ఆటపాటలతో దసరా మహోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఆంజనేయులు విద్యార్థులకు ఉపాధ్యాయులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రశాంతంగా దసరా ఉత్సవాలు జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో ఉత్తమ రెడ్డి ,ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

ప్రజల వద్దకే ఆరోగ్య సురక్ష: ఎంపీపీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ప్రజల వద్దకే వైద్యసేవలను ప్రతి పంచాయతీలో ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్నా ఆరోగ్య సురక్ష కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజికవర్గంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేయడం జరిగిందని మండల అధ్యక్షులు వీరనారాయణరెడ్డి పేర్కొన్నారు. అందులో భాగంగానే మల్లెపల్లె పంచాయతీలో జగనన్నా సురక్ష కార్యక్రమాన్ని వైద్యాధికారులతో కలిసి 45రకాల వైద్యసేవలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేకాధికారి నరసింహారెడ్డి, తహసీల్దార్ సువర్ణదేవి, మండల అభివృద్ధి అధికారి వెంగమునిరెడ్డితో పాటు కడప, ప్రొద్దుటూరు నుండి మెడికల్ స్పెషలిస్టుల ద్వారా ప్రజలకు వైద్యసేవలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రజావైద్య సేవల కొరకు ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతోనే ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ప్రజలకు వారి యొక్క ఆరోగ్యసేవలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి వైద్యాధికారులు కరిష్మా బేగం, అబ్దుల్లా, ఝాన్సీ, సంపత్‌కుమార్, మల్లేష్, హెల్త్ సూపర్‌వైజర్ రమణమ్మ, వారి సిబ్బంది అంగన్వాడి సూపర్‌వైజర్ శారద, వారి సిబ్బంది, వైకాపా సీనియర్ నాయకులు శీలం రామగురివిరెడ్డి, ఉపసర్పంచ్ కొండారెడ్డి, జోగయ్య, రమణ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మోదీ పాలనలో ఆకలి కేకలు: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: ప్రధాని మోదీ పాలనలో ఆకలి కేకలు ఎక్కువగా వినవస్తున్నాయని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి విమర్శించారు. వేంపల్లె కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2023 ప్రపంచ సూచీ సర్వేలో 125 దేశాలల్లో భారత్ 111వ స్థానంలో ఉండటం సిగ్గుచేటన్నారు. పొరుగు దేశాలు పాకిస్థాన్ 102, బాంగ్లాదేశ్ 89, అలాగే నేపాల్ 69, శ్రీలంక 60వ స్థానంలో ఉండటం గమనార్హమన్నారు. మోదీ అసమర్థ నిర్ణయాల వల్లనే ఆకలి కేకల సర్వేలో 111వ స్థానం వచ్చిందన్నారు. ఇప్పటికైనా మోదీ మరోమారు పునరాలోచించుకుని ఆకలి కేకలను నివారించేందుకు కృషి చేయాలని కాంగ్రెస్‌పార్టీ కోరుతున్నట్లు తులసిరెడ్డి వెల్లడించారు.

జగన్ పాలనలో చాక్‌పీస్‌లకు దిక్కులేదు: జగన్ పాలనలో చాక్‌పీస్‌లకు దిక్కులేదని డాక్టర్ తులసిరెడ్డి విమర్శించారు. పాఠశాలల నిర్వహణ నిధులను విడుదల చేయని కారణంగా ఈ పరిస్థితి నెలకొందన్నారు. కొన్ని ప్రాంతాలల్లో పాఠశాల నిర్వహణకు డబ్బులు లేని కారణంగా విధిలేని పరిస్థితుల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులే సొంతంగా ఖర్చు చేసుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా పాఠశాలల నిర్వహణ ఖర్చులకు ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

పిచ్చుక గూళ్లను తలపిస్తున్న జగనన్న ఇళ్లు: జగన్ పాలనలో పేదల కోసం నిర్మిమచిన ఇళ్లు పిచ్చుక గూళ్లను తలపిస్తున్నాయని డాక్టర్ ఎన్ తులసిరెడ్డి ఎద్దేవాచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు సుమారు 25లక్షల ఇళ్లు నిర్మిస్తామని వైసీపీ ఎన్నికల మేనిపెస్టోలో వివరించారన్నారు. నాలుగున్నరేళ్లు గడచిన తర్వాత పరిస్థితి అర్థం చేసుకుంటే కేవలం 5.85 లక్షల ఇళ్లు నిర్మించారని చెప్పారు. అవి కూడా పిచ్చుక గూళ్లను తలపిస్తున్నాయని తెలిపారు. యూనిట్ విస్తీర్ణం గ్రామీణ ప్రాంతాలల్లో ఒకటిన్నర సెంటు, పట్టణ ప్రాంతాలల్లో సెంటు స్థలాన్ని కేటాయించారన్నారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 60లక్షల ఇళ్లను నిర్మించి పేదలకు అప్పగించిన విషయాన్ని తులసిరెడ్డి గుర్తుచేశారు. ఎన్నికల మేనిపెస్టోలో పేర్కొన్న విధంగా మిగిలిన 19.15లక్షల ఇళ్లను నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, రామకృష్ణ, చెన్నకేశవ, నరసింహారెడ్డి, అమర్‌నాథరెడ్డి, నామా వినయ్, బాలం సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా 133వ శరన్నవరాత్రి మహోత్సవాలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు ఆర్య వైశ్యసభ ఆధ్వర్యంలో వైభవంగా 133వ శ్రీవాసవి కన్యకా పరమేశ్వ రి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సభ అధ్యక్షులు బుశెట్టి రామ్మోహన్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం అమ్మవారి శాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బుశెట్టి రామ్మోహన్ రావు మాట్లాడుతూ శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఉత్సవాల ప్రారంభం రోజు స్థానిక శివాలయం నుంచి 122 మంది మహిళలచే కళశాలను అమ్మవారిశాలకు ఊరేగింపుగా తీసుకు రావడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు ప్రత్యేక అలంకరణలతో అమ్మవారి దర్శనం ఉంటుం దన్నారు. ఉదయం, సాయంత్రం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ప్రసాద వినియోగాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ రవి, కార్యదర్శి మురికి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి మురికి సుబ్రమణ్యం, కోశాధికారి మిట్టా శంకర్‌బాబు, సభ్యులు పోలేపల్లి రాజబాబు, నవీన్‌కుమార్, మేడ వెంకటేశ్వర్లు, సుబ్బారావు పాల్గొన్నారు.

జూద రహిత ప్రొద్దుటూరుగా తీర్చిదిద్దుతా:ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరును క్రికెట్ బెట్టింగ్, మట్కా, జూదరహిత ప్రొద్దుటూరుగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ చైర్మెన్ ఛాంబర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ అనాధిగా మట్కా, జూదం, క్రికెట్ బెట్టింగ్ ఉన్నాయన్నారు. గతంలో ఎంతోమంది ఎమ్మెల్యేలుగా పనిచేసినప్పటికి అసాంఘీక కార్యకలాపాలున్నాయని గుర్తుచేశారు. ఇటివల ప్రతిపక్షాల నేతలు క్రికెట్, మట్కా, జూదం తన హయాంలో జరుగుతున్నట్లు విమర్శలు చేయడం తగదన్నారు. ప్రొద్దుటూరులో అసాంఘీక కార్యకలాపాలు రూపుమాపేందుకు జిల్లా ఎస్పీని కలిసి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు. అలాగే అసాంఘీక కార్యకలాపాలు రూపుమాపేందుకు మహిళలు కలిసి త్వరలో ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ సీఎస్ ఖాజా, కౌన్సిలర్లు పిట్టాబాలాజి, పాతకోట మునివంశీధర్ రెడ్డి, గరిశపాటి లక్ష్మిదేవి, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : శ్రీశ్రీశ్రీ విజయ దుర్గా దేవి ఆలయంలో ఈనెల 15 నుంచి ప్రారంభమయ్యే శరన్నవ రాత్రి మహెూ త్సవాలను జయప్రదం చేయాలని ఆలయ వ్యవస్థాపకులు సుధా మల్లికార్జునరావు కోరారు. శుక్రవారం ఆలయ సమావేశ మందిరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15న అమ్మవారు శైలపుత్రి అలంకారం, 16న బ్రహ్మచారిని, 17న చంద్రఘట్ట, 18న కుష్మాండ దేవి, 19న స్కందమాత, 20న కాత్యాయిని, 21న కాలరాత్రి, 22న మహా గౌరీ, 23న సిద్ధి ధాత్రి అలంకారంలో అమ్మవారి దర్శనం ఇస్తారని తెలిపారు. రాత్రి 8 గంటలకు అమ్మవారి ఆలయం నుంచి పురవీధుల్లో ఊరేగింపు ఉంటుందని చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఆలయ నిర్వాహకులు దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ఎల్లలు దాటిన అభిమానం

మలేషియాలో ‘బాబుతో నేను’ సయ్యద్ నాయబ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కడప నగరం తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకుడు సయ్యద్ నాయబ్ తన వ్యక్తిగత పర్యటనలో మలేషియా రాజధాని కౌలాలం పూర్‌లోని ప్రఖ్యాత “ ట్విన్ టవర్స్” వద్ద బాబుతో నేను పోస్టర్ ప్రదర్శించి చంద్రబాబుపై తన ఆభిమానాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నారా చంద్రబాబు నాయుడు ఆయన రాజకీయ జీవిత చరిత్రలో ఏ రోజు మచ్చలేని నాయకుడిగా పేరు తెచ్చుకున్నారని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి కక్షపూరిత రాజకీయాలకు పూనుకొని ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నారని వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓటుతో తగిన బుద్ధి చెబుతారని తెలిపారు చంద్రబాబును అరెస్టు చేసినప్పటి నుండి ప్రపంచవ్యాప్తంగా ఆయనకు మద్దతు లభిస్తుందని తెలిపారు.

నాటు సారా ప్రభావిత ప్రాంతాల పరిశీలన

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంటు బ్యూరో పరిధిలోని పలు నాటు సారా ప్రాంతాలను శుక్రవారం సెబ్ అడిషనల్ ఎస్పీ ప్రవీణ్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా లింగాల మండలం అంబకపల్లె, పులివెందుల పట్టణ పరిధిలోని నగరిగుట్ట ప్రాంతాలను సందర్శించారు. నాటు సారా కేసులలో నేరాలు చేసిన వ్యక్తుల వారి ఇళ్ల వద్దకు వెళ్లి ఆయన కౌన్సెలింగ్ ఇచ్చారు. నాటు సారా తయారీ, కేసులు, కుటుంబ పరిస్థితులను పలు విషయాలు వారి వద్ద ఆయన ప్రస్తావించారు.సారా విక్రయాలు, తరాయీ వంటి నేరాలకు పాల్పడితే వారిపై పీడి యాక్టు విధిస్తామని హెచ్చరించారు. కేసులలు ఇరుక్కుని కుటుంబాలను నాశనం చేసుకోవచ్చుని ఆయన సూచించారు.

చెక్‌పోస్టు తనిఖీ: పులివెందుల మండల పరిధిలోని కనంపల్లె వద్ద చెక్‌పోస్టును శుక్రవారం సెబ్ అడిషనల్ ఎస్పీ ప్రవీణ్‌కుమార్ తనిఖీ చేశారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఆయన సూచనలు ఇచ్చారు. ప్రతి వాహనాన్ని కుణ్ణంగా తనిఖీ చేయాలని వారికి తెలియజేశారు. పండుగ సీజన్ కావడంతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎల్లవేళలా నిఘా ఉంచాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆయన వెంట సెబ్ సీఐ రామాంజనేయులు,ఎస్ఐ కల్యాణ్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా

ప్రజా రక్షణే పోలీసుల ప్రధాన లక్ష్యం: ఎస్ఐ

విశాలాంధ్ర-గాలివీడు: ప్రజా రక్షణే పోలీసుల ప్రధాన లక్ష్యమని గాలివీడు ఎస్సై వెంకట శివకుమార్ పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో రవిచంద్ర పాఠశాల విద్యార్థులకు ఆయుధాలపై ఓపెన్‌హౌస్ నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.అనంతరం పోలీస్‌స్టేషన్ పరిసరాలు, స్టేషన్ అధికారి, రైటర్, వైర్‌లెస్, కేసుల నమోదు, ట్రాఫిక్ నియంత్రణ,షీ టీమ్ బృందాల సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.అంతేగాక ఫిర్యాదుల స్వీకరణ, కేసుల నమోదు, కమ్యూనికేషన్ వ్యవస్థ,లాకప్ గదులు,సీసీ కెమెరాలు,ఆయుధాల నిర్వహణ, సైబర్ క్రైమ్,డయల్ 100 పనితీరు తదితర అంశాల పై కూడ అవగాహన కల్పించారు. విద్యార్థులు పోలీసుల ఆయుధాలను చేతబట్టి ఉత్తేజ పడ్డారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎందరో పోలీసులు అమరులయ్యారని, వారి త్యాగాలు మరువలేనివన్నారు.ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనకు చర్యలు: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: మాదకద్రవ్యాల నిర్మూలనలో వైద్య మరియు విద్యా శాఖల అధికారుల పాత్ర కీలకమని, మాదకద్రవ్యాలు నిర్మూలనకు అన్ని కోణాలలో చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఎస్పీ కృష్ణారావుతో కలిసి అటవీ శాఖ, విద్య, వైద్య తదితర అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్స్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పీలేరులో మాదకద్రవ్యాల వాడకం ఉన్నట్లు తెలుస్తోందని, దానిని అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని కోరారు. కఠిన చర్యలు లేకుంటే దీనిని అరికట్టడం సాధ్యం కాదని జిల్లా ఎస్పీకి సూచించారు. జిల్లాలో మాదకద్రవ్యాల నిరోధకానికి వైద్య శాఖ చేపట్టిన కార్యక్రమాల మీద ఒక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తయారు చేసి చూపించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. మాదకద్రవ్యాల వాడకానికి వ్యసనపరులైన వారు ముందుగా వైద్యుల దగ్గరికి వస్తారని, వారికి తగిన సమాచారం ఉంటుందని అటువంటి సమాచారాన్ని రికార్డు చేసి చూపించాలని ఆదేశించారు. అలాగే.. జిల్లాలో వాడుతున్న మాదకద్రవ్యాలు ఏవి, అవి ఎక్కడ అమ్ముతున్నారో తనిఖీ చేసి తెలుసుకోవాలని జిల్లా డ్రగ్స్ అధికారిని ఆదేశించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... మాదకద్రవ్యాల నిర్మూలనకు అన్ని కోణాలలో చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ కు వివరించారు. పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, అటవీ శాఖ, వైద్య, విద్య, ఏపీఎస్ఆర్టీసీ తదితర అన్ని శాఖల సమన్వ యంతోనే మాదకద్రగాల నిర్మూలన సాధ్యమవు తుందని తెలిపారు. రాజంపేట మదనపల్లి మరి యు రాయచోటి డివిజన్లో వారీగా పోలీసు శాఖ వారు తీసుకుంటున్న చర్యల గురించి కలెక్టర్ కు వివరించారు. మదకద్రగాల వినియోగం నిర్మూలన కోసం 14500, 7382296118 టోల్ ఫ్రీ నెంబర్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ కు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, రాజంపేట ఆర్డీఓ రామకృష్ణారెడ్డి, ఎక్సైజ్ శాఖ అధికారులు, అటవీ శాఖ అధికారులు, విద్యా మరియు వైద్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

15 నుండి నల్లగంగమ్మ తల్లి ఆలయంలో దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర-రాయచోటి: అక్టోబర్ 15 నుంచి 23 వ తేదీవరకు శ్రీ దేవరరాయి నల్లగంగమ్మ తల్లి ఆలయంలో దసరా ఉత్సవాలును నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్మాణకర్త మునగా మురళీ స్వామి, ఈఓ కొండారెడ్డి లు తెలిపారు.తొమ్మిది రోజుల పాటు జరగనున్న ఈ ఉత్సవాలలో అమ్మవారు రోజుకొక అలంకారం లో భక్తులకు దర్శనమిస్తారన్నారు. భక్తులు,దాతల సహకారంతో ఈ కార్యక్రమాలును అత్యంత భక్తి శ్రద్ధలతో, వైభవోపేతంగా నిర్వహించడం జరుగుతోందన్నారు.భక్తులందరూ దసరా ఉత్సవాలలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందాలన్నారు .

శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు దసరా సంబరాలు

విశాలాంధ్ర-పీలేరు:- పీలేరు పట్టణంలోనియర్రంరెడ్డి గుట్ట వద్దఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తుగా దసరా వేడుకలను నిర్వహించడం జరిగిందని శ్రీ చైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమన్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు ఈ దసరా సంబరాలు ఏజియం. సురేష్ ఆధ్వర్యంలో జరిగాయని తెలిపారు.దుర్గమ్మ గొప్పతనం, పండుగల విశిష్టత గురించి విద్యార్థులకు చక్కగా తమ ఏజియం. సురేష్ వివరించారాని తెలిపారు. తమ పాఠశాలలోని విద్యార్థులు దుర్గమ్మ వేసాధారణలో చూపారులకు ఆకట్టుకున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో డీన్. జానకి రామ్,ప్రాథమిక ప్రధానోపాధ్యాయులు సునంద,విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డిని కలసిన సర్పంచ్ జీనత్ షఫీ

విశాలాంధ్ర-పీలేరు: రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని పీలేరు సర్పంచ్ జీనత్ షఫీ కలిశారు. మంత్రికి వారు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం పీలేరులోఉన్న సమస్యలు గురించిసర్పంచ్ జీనత్ షఫీచర్చించడం జరిగింది. పీలేరుని అభివృద్ధి పథకంగా తీసుకెళ్లాలని సర్పంచ్ జీనత్ షఫీ కోరారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారాని తెలిపారు. ఈ నేపథ్యంలో మంత్రి పెద్దిరెడ్డి,సర్పంచ్ తనయుడు జావీద్‌ను శాలువా కప్పి అభినందించారు.

సజ్జలను కలిసిన క్రిస్టియన్ చైర్మన్ జాన్ బాబు

విశాలాంధ్ర -గుర్రంకొండ: అన్నమయ్య జిల్లా క్రిస్టియన్ చైర్మన్ జాన్ బాబు విజయవాడ ముఖ్యమంత్రి సలహాదారులు సజ్జల రామకృష్ణ రెడ్డి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా జిల్లాలో ఉన్న క్రిస్టియన్ల సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లినట్టు తెలిపారు జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను ఈనెల 25వ తేదీ నుంచి గ్రామాలలో తీసుకువెళ్తామని ముఖ్యంగా క్రిస్టియన్ల అభివృద్ధి గురించి సద స్సులు పెట్టి తెలుపుతామని అలాగే గుర్రంకొండ లో నూత నంగా నిర్మించిన చర్చ్ ను ఎంపీ మదన్ రెడ్డి ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తామని తెలిపారు.

మంచినీటి వసతి కల్పిస్తాం: కమిషనర్

విశాలాంధ్ర-: బి కొత్తకోట: నగర పంచాయతీ పరిధిలోని ఆలేటి పల్లిలో శుక్రవారం కమిషనర్ మనోహర్ మురికి నీటి కాలువలు నీటి పైపులైన్లను పరిశీలించారు. గ్రామంలో నీటి పైపులైను వెంటనే వేయిస్తామని గ్రామస్తులకు తెలిపారు అలాగే డామేజ్ అయిన మురికినీటి కాలవను రిపేర్ చేస్తామని తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపడతా మన్నారు ఇక గ్రామంలో సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని గ్రామస్తులకు తెలిపారు అనుమతులు లేకుండా మంచినీటి కుళాయిలు గృహాలకు తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మానసిక రోగులను ఆదరించాలి : జడ్జ్ కె.లతా

విశాలాంధ్ర-నందలూరు :: అక్టోబర్ 10 ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నందలూరు జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు నందు న్యాయవిజ్ఞాన సదస్సును నందలూరు మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, కే.లత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో ఆమె మాట్లాడుతూ మానసికంగా బాధపడడం కూడా ఒక జబ్బు లాంటిదేనని, కౌన్సిలింగ్, మెడిసిన్స్ ద్వారా జీవనశైలిలో మార్పుల వలన ఈ మానసిక రుగ్మతలకును పోగొట్టుకోవచ్చునని తెలియజేశారు. మానసిక రుగ్మతలతో ఇబ్బంది పడే వారిని చులకనగా చూడడం మహాపాపం అని అన్నారు. మానసికంగా ఇబ్బంది పడుతున్న బాధితులను గొలుసులతో నిర్బంధించడం, కొట్టడం, మాటలతో దూషించడం తీవ్ర నేరంగా పరిగణిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రైల్వే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయభాస్కర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కుటుంబంలో ఎవరైనా మానసిక రుగ్మతలకు లోను అవుతున్నారని తెలుసుకోవడం, అందుకు పరిష్కారం తెలుసుకోవడం చాలా ముఖ్యం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి. నరసింహులు, హస్తవరం ఆనంద్ కుమార్, షమీ ఉల్లా ఖాన్, సుబ్బరామయ్య, రాబిన్, పోలీసులు, పి ఎల్ వీలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధిని గాలికి వదిలేసిన సీఎం జగన్

విశాలాంధ్ర -మదనపల్లి: జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి గురించి జగన్మోహన్ రెడ్డి నొక్కని బటర్ల గురించి పోలవరం,రాజధాని గురించి మాట్లాడుతుంటే మన చేతగాని ముఖ్యమంత్రి పదే పదే పవన్ కళ్యాణ్ నాలుగు పెళ్లిళ్ల పెళ్ళాల గురించి మాట్లాడటం అతని చేతకానితనాన్ని సూచిస్తుంది. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాదు పెళ్లిళ్ల బ్రోకర్ అని ప్రజలందరూ కూడా అనుకుంటున్నారని జనసేన పార్టీ నాయకులు మైఫోర్స్ మహేష్ తెలియజేశారు. పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితం పైన ఆయన పెళ్లిళ్లు పెళ్ళాలు పైన మాట్లాడటం ముఖ్యమంత్రి స్థాయికి తగదన్నారు. రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసి ప్రతినిత్యం వ్యక్తిగత దూషణలు చేసే ఇలాంటి వ్యక్తిని ఇంటికి పంపించాల్సిన సమయం ఆసన్నమైంది దయచేసి వచ్చి ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీకి జగన్ మోహన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పే రాబోయే ఎన్నికల్లో జనసేన టిడిపి కూటమిని గెలిపించాల్సిందిగా కోరుతున్నాం ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సందీప్ రెడ్డి శ్రీనాథ్ వీర మహిళ నాయకురాలు సునీత జనసేన పార్టీ నాయకులు అప్సర్ శమీ దేవేంద్ర పవన్ తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ వాడకంపై అవగాహన

విశాలాంధ్ర -సుండుపల్లె: జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు-2023 పురస్కరించుకుని శుక్రవారం సుండుపల్లె పోలీస్ స్టేషన్లో రాయచోటి రూరల్ సీఐ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి పోలీసులకు వివరిం చారు ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్‌పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. సేఫ్టీ ఫస్ట్ హెల్మెట్ మస్ట్ అనే నినాదంతో ద్విచక్ర వాహనదారులకు అవగాహన కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. హెల్మెట్ వాడకంతో రోడ్డు ప్రమాదాల బారిన నుండి బయటపడ వచ్చున్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించి ప్రాణాపాయానికి దూరంగా ఉండాలని. ప్రతీ వాహన దారుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలన్నారు. వాహనచోదకులు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని అప్పుడే రోడ్డు ప్రమాదాలు తగ్గడంతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గుతాయని అన్నారు.

గోమాత సేవకై గరుక స్తంభం ఏర్పాటు

విశాలాంధ్ర-పీలేరు: గోమాత సేవకై గరుక స్తంభం ఏర్పాటు చేయడం జరి గిందని వాసవి క్లబ్ గ్రేటర్ ప్రెసిడెంట్ జూటూరు అరవింద్ ,జోన్ చైర్ పర్సన్ పామిడి జయచంద్రలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాటలాడుతు గోమాతల్లో ముక్కోటి దేవతలు ఉంటారని అందుకే గోమాతను పూజించి వాటికి గ్రాసం ఇస్తే ముక్కోటి దేవతల ఆశీర్వాదం మనకు కలుగుతుందని అన్నారు. గో సేవలో ముఖ్యంగా గోశాలలో గరుకుబండను ఏర్పాటు చేసి ఆ బండకు ఆ గోమాత గీరుకున్నప్పుడు దాని వెంట్రుకలు రాలిపడినచో పడినచో మన పితృదేవతల కు స్వర్గలోక ప్రాప్తి మరియు వారి కుటుంబంలోని వారికి సర్వసంపదలు చేకూరుతాయని అన్నారు.. ఈ కార్యక్రమంలో డిస్టిక్ వైస్ గవర్నర్ సోమిశెట్టి సురేష్ బాబు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పామిడి నాగరాజా, జోన్ చైర్ పర్సన్ పామిడి జయచంద్ర, వాసవి క్లబ్ గ్రేటర్ ప్రెసిడెంట్ జూటూరు అరవింద్, సెక్రెటరీ ఆమూరి శివ పనేష్ , కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఆమూరి మహిధర్, సెక్రెటరీ బొగ్గరపు వెంకట సురేష్ , ట్రెజరర్ ఆమూరి శంకర్ నాథ్ , కపుల్స్ క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ గ్రందే నరసింహులు , సభ్యులు, ఇతరులు పాల్గొన్నారు.

నేడు పితృదేవతలకు విశేష పూజలు.

విశాలాంధ్ర-పీలేరు: వాల్మీకిపురం పట్టణ పొలిమేరలో వెలసిన శ్రీ కార్యసిద్ధి అభయాంజనేయ స్వామి ఆలయం యందు శనివారం పితృదేవతలకు విశేష పూజలు నిర్వహించబడునని నిర్వాహకులు తెలిపారు.పితృ అమావాస్య సందర్భంగా జగన్మాత గోముఖ దేవి సమేత శ్రీ హరి హర లింగోద్భవ మహాశివునికి సప్త ధాతు క్షీర, అన్నాభిషేక, ఏకవార రుద్రాభిషేకము జరుగునని తెలిపారు.శివునికి అభికే అభిషేకించిన అన్నముతో పితృదేవతలకు అగ్ని ముఖముగా కావ్యము సమర్పించబడునని తెలిపారు.వివిధ దోషములు కలవారు ఈ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహిస్తే సకల దోష నివారణ జరుగునని దైవ కృప లభిస్తుందని తెలిపారు.

బిజెపిని సాగనంపండి ..కాంగ్రెస్‌ను స్వాగతించండి

విశాలాంధ్ర- మదనపల్లి: బిజెపిని సాగనంపి కాంగ్రెస్ పార్టీని స్వాగతించాలని మదనపల్లి పట్టణ అధ్యక్షుడు రెడ్డి సాహెబ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మదనపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ కౌన్సిలర్ మీనా కుమారి వై సురేందర్ రెడ్డి, మహబూబ్ చలపతి ఎస్ కే భాష మొహం అలీ పాలేటి నాగరాజా లు రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ దేశంలో బిజెపి రాష్ట్రంలో వైఎస్ఆర్ పార్టీ యుద్ధంస్కర పాలన సాగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేసిన పరిశ్రమలు సంస్థలను ఏర్పోర్టును బిజెపి పార్టీ కార్పొరేట్ వ్యక్తులకు ధారాధత్నం చేస్తుందని ఆరోపించారు. నిత్యావసర సరుకుల పై అధిక ధరలను పెంచి సామాన్ల నడ్డి విరుస్తుందని అన్నారు. దేశంలో బిజెపిని రాష్ట్రంలో వైఎస్ఆర్ పార్టీ ప్రశ్నించిన వారిపై క్రిమినల్ కేసులు ఈడీ కేసులు సిబిఐ కేసులు సిఐడి కేసులు పెట్టి వేధింపులు గురి చేస్తున్నారని అన్నారు. దళితులు గిరిజనులు ముస్లిం మైనార్టీల పైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెగబడుతున్నాయని ఇవెంతో కాలం సాగమన్నారు. రాబోయే ఎన్నికల్లో బ కేంద్రంలో బిజెపిని రాష్ట్రంలో వైఎస్ఆర్ పార్టీని ఓడించి కాంగ్రెస్ పార్టీకి పట్టంకలచాలని పిలుపునిచ్చారు.

వాహనదారులు హెల్మెట్ వాడకం తప్పనిసరి

విశాలాంధ్ర-పీలేరు: వాహనదారులు హెల్మెట్ వాడకం తప్పనిసరిగా పాటించాలని పీలేరు అర్బన్ సీఐ. మోహన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పీలేరు పోలీస్ స్టేషన్ సిబ్బందికి టు వీలర్ నడిపేటప్పుడు హెల్మెట్ వాడకము తప్పనిసరిని తద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చునని ప్రమాదం జరిగినప్పటికీ కూడా తలకు గాయాలు కాకుండా రక్షింపబడతారని తద్వారా కుటుంబం కూడా ఇబ్బంది పడకుండా ఉంటుందని సూచనలు ఇచ్చారు. తొలుత పోలీస్ సిబ్బంది తమ,తమ ద్వీచక్ర వాహనాలలో వెళ్ళేటప్పుడు హెల్మెట్ ధరించాలని,అలాగే వాహనదారులుకు కూడ అవగాహన కల్పించాలని సీఐ కోరారు. అనంతరం పీలేరు పోలీస్ స్టేషన్ సిబ్బందికి ఆయన హెల్మెట్ లను ఇచ్చి,వారికీ అవగాహన కల్పించారు.

మంచూరులో జగనన్న సురక్ష

విశాలాంధ్ర-పీలేరు : వాల్మీకిపురం మండలం మంచూరు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తహసిల్దార్ ఫిరోజ్ ఖాన్ మాట్లాడుతూ జగనన్న సురక్ష శ్రీరామరక్ష అని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ఈ కార్యక్రమం పేద ప్రజలకు వైద్యాన్ని అందించడం ప్రధాన లక్షణం అని అందరూ ఆరోగ్యంగా ఉండాలని దృఢ సంకల్పంతో అధికారులు వైద్యాధికారులు కలసి ప్రతి గ్రామాన్ని సందర్శించి ప్రజలతో మమేకమై ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించి చేస్తున్న ఈ కార్యక్రమం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ నీళ్ల భాస్కర్ ,నాయకులు ఆనంద, వైద్య సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

నాన్‌బెయిల్ వారెంట్‌పై క్రైం మీటింగ్

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలోని నందలూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు జూనియర్ సివిళ& జడ్జ్ కె.లతా ఆధ్వర్యంలో శుక్రవారం "నాన్ బెయిలబుల్ వారెంట్లు సంబంధించి నందలూరు కోర్టు మరియు రాజంపేట కోర్టు పరిధిలో గల పోలీస్ అధికారులతో క్రైమ్ మీటింగ్‌ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందలూరు ఏపీపీ ఉమా రాణి, రాజంపేట ఏపీపీ రెహనా రసూల్, రాజంపేట సిఐ నరసింహరావు, మన్నూరు సిఐ పుల్లయ్య, పెనగులూరు ఎస్సై సుబ్బారెడ్డి, మన్నూరు ఎస్సై భక్తవత్సలం, చిట్వేల్ ఎస్సై సుభాష్ చంద్రబోస్, శంకర్ నాయక్, ఏఎస్ఐ సుబ్బరాయుడు పుల్లంపేట, ఎస్బిబి ఎస్ఐ ఇక్బాల్, రాజంపేట మరియు కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు సిబ్బంది, పాల్గొన్నారు.

విద్య, వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన సీఎం జగన్: ఎమ్మెల్యే

విశాలాంధ్ర : సుండుపల్లె : విద్య వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని అలాగే జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజల ఆరోగ్యానికి శ్రీరామరక్ష అని రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జున్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం మండల పరిధిలోని పెదినేనికలువ పంచాయతీ సచివాలయంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో మేడా మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గడప వద్దకే వైద్యన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందన్నారు.ఐదు అంచెల్లో జరిగే ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా దీర్ఘకాలిక రోగులు,గర్భిణులు,బాలింతలు, నవజాత శిశువులు,పిల్లలు, యువత.ఇలా ప్రతి ఒక్కరి ప్రజల ఆరోగ్య అవసరాలను గుర్తించి వాటిని కచ్చితంగా పరిష్కరించేలా జగనన్న ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు.గ్రామాలలో జరిగే సురక్ష శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పల్లెలు,కాలనీల్లోని ప్రభుత్వ ఆరోగ్యకేంద్రాలకు ప్రతేక వైద్యులు వచ్చి వైద్యం చేయడం రాష్ట్రంలో మునుపెన్నడూచూడలేదన్నారు. ప్రజలకు ఇంటి వద్దే బీపీ, షుగర్, హెచ్‌బీ, డెంగీ, మలేరియా సహా ఏడు రకాల పరీక్షలు అవసరం మేరకు నిర్వహించి ఫలితాలను యాప్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా 3,255 వ్యాధులకు ఉచిత వైద్యం అందుతోందని,చికిత్స/ శస్త్ర చికిత్సల తదనంతరం రోగి విశ్రాంతి తీసుకునే సమయంలో దినసరి భత్యం కింద వైఎస్ఆర్ ఆరోగ్య ఆసరా ద్వారా 225 రూపాయలను అందిస్తోందన్నారు. నాడు-నేడు కింద అన్ని ప్రభుత్వ ఆస్పత్రులను అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు.నాలుగేళ్ల పాలనలో కేవలం వైద్యానికి రూ.3,600 కోట్లకుపైగా ప్రభుత్వం ఖర్చు పెట్టిందన్నారు. వైద్య ఆరోగ్య రంగంలో జగన్ ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిం దన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో 50 వేల పోస్టుల ను నియమించిన ఘనత సీఎం జగన్ కు దక్కు తుందన్నారు. ప్రతి ఆరునెలలకొకసారి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహిస్తారని మేడా మల్లికార్జున్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎం రామస్వామి రెడ్డి జడ్పిటిసి ఇస్మాయిల్,ఎంపీపీ రాజమ్మ,ఎంపీటీసీ నసీమా భాను, ఎంపీడీవో రామచంద్ర, డాక్టర్ సునీల్ కుమార్ నాయక్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా విజయభారతి కరస్పాండెంట్ సేతు పుట్టిన రోజు

విశాలాంధ్ర -మదనపల్లి: పట్టణంలోని విజయ భారతి విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ సేతు 64 జన్మదిన వేడు కలను శ్రీకృష్ణ కల్యాణ మండపంలో బహుజన సేన ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిం చారు వేదికపై కార్మికులు కర్షకులు డాక్టర్లు రాజకీయ నాయకులు జర్నలి స్టులు డాక్టర్ సేతు గురించి వివరించారు మదనపల్లి పట్టణంలో విజయ భారతి విద్యాసంస్థలు ప్రారంభించడం మదనపల్లి పేద విద్యార్థులు చేసుకు న్న పుణ్యం మే అంటూ వివరించారు. అనేకమంది పేద విద్యార్థులకు కార్పొ రేట్ విద్యను ఉచితంగా అందించిన ఏకైక కరస్పాండెంట్ సేతు అంటూ తెలిపారు రాజు రాజ్యంలోనే సన్మానింపబడతాడు విద్యావంతుడు ప్రపంచం లో ఎక్కడైనా సన్మానించబడతాడని అలాంటి విద్యను అందిస్తున్న సేతు కు ధన్యవాదాలు తెలిపారు విద్యార్థులు కార్మికులు రాజకీయ నాయకులు అతని అభిమానులు పట్టణంలో ఎన్నడూ లేని విధంగా బ్యానర్లు వేసి తమ ఆత్మీయ అభిమానాన్ని చాటుకున్నారు ఉదయం నుంచి వేలమంది ప్రజలు అతనికి సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు కరస్పాండెంట్ డాక్టర్ సేతు మాట్లాడుతూ ప్రజల అభిమానం చూసి చలించి పోయారు తమపై ఎంతటి ప్రేమ అనురాగ రుణపడి ఉంటానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో చిపీలి సర్పంచ్ చలపతి బిజెపి నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి సిపిఐ పట్టణ కార్యదర్శి మురళి ప్రజలు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు భవిత గురువులే :అభిద్

విశాలాంధ్ర-పీలేరు: విద్యార్థులకు భవిత గురువులేనని పీలేరు వైసీపీ యువ నాయకులు,16వ వార్డు సభ్యులు అభిద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ఉర్దూ ఉన్నత పాఠశాల నందు హ్యూమానిటీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమముకు పీలేరు16వ వార్డు సభ్యుడుఅబిద్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అభిద్ మాటలాడుతు ఈ నాటి చిన్నారులే తమ ఉజ్వల భవిష్యత్ కోసం గురువులు భోధించే అంశాలను గుర్తు పెట్టుకొని ఉన్నత శిఖరాలను ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. పూర్వ విద్యార్థి విష్ణు ప్రియ విద్యార్థులకు బాగా చదువుకొని ఉన్నత స్థానాల్లో ఉండాలని,ఉర్దూ భాష యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు.అనంతరం విజేత లకు అభిద్,హ్యూమానిటీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు అబ్దుల్ ఖదీర్ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు.అంతే కాకుండా పాల్గొన్న 40విద్యార్థులందరికీ సర్టిఫికెట్ ప్రధానం చేశారు,ఈ కార్యక్రమం లో హ్యూమానిటీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు అబ్దుల్ ఖదీర్, సభ్యులు జయ భారతి, ఇబ్రహీమ్ ,షరీఫ్, ముస్తాక్ ,భాషా ఖాన్,, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, పాల్గొన్నారు.

సెలవుల్లో క్లాసులు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర- రైల్వేకోడూరు: ప్రభుత్వం ప్రకటించిన దసరా సెలవుల్లో ప్రైవేటు విద్యాసంస్థలు క్లాసులు నిర్వహించకుండా కఠిన చర్యలు తీసుకో వాలని ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా సహాయ కార్య దర్శి సి.బాల సుబ్రహ్మ ణ్యం ఏఐఎస్ఎఫ్ సభ్యులు, ఎంఈఓ పోతురాజు రామయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు ప్రత్యేక నిఘా ఉంచాల న్నారు. విద్యాశాఖ అదికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సంబంధిత ఉన్నత విద్యా శాఖ అధికారుల దృష్టికి తీసుకుపోయి ఉద్యమాలను చేపడతామన్నారు.

ఎక్స్ ప్రెస్ రైళ్లు నిలపాలని డిఆర్ఎంకు వినతిపత్రం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రైల్వే స్టేషన్ లో ఎక్స్ ప్రెస్ రైళ్లు అన్ని నిలపాలని కిసాన్ మోర్చా హర్టికల్చర్ స్టేట్ కన్వీనర్ తోట శ్రీనివాసులు దక్షిణ మధ్య రైల్వే గుంటకల్ డివిజనల్ మేనేజర్ మనీష్ అగర్వాల్ కు పూర్తి వివరాలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. మహమ్మారి కరోనా కు ముందు ఎక్స్ ప్రెస్ రైళ్లు అన్ని ఆగేవి,తరువాత ఒక్క రైలు కూడా ఆగడం లేదు, దీంతో రైలు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్నారని డిఆర్ఎం దృష్టికి తీసుకుపోయి వివరించారు.రైల్వే స్టేషన్ మీదుగా వెళ్లే ప్రతి రైలు నిలపాలని కోరారు.రైల్వేకోడూరు నుండి రైల్వేకి కోట్లాది రూపాయలు ఆదాయం వస్తుందన్నారు.హరిప్రియ, చెన్నై ఎక్స్ ప్రెస్ రెండు రైళ్లను నిలపడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. రైల్వేఅండర్ బ్రిడ్జి ఏర్పాటు చేసి ఇబ్బందులు తొలగించాలని డిఆర్ఎం దృష్టికి తీసుకెళ్లారు. బిజెపి నాయకులు గద్దె సుబ్రమణ్యం,పగడాల భాను ప్రకాష్, రూపేష్, భాస్కర్,భవాని తదితరులు డిఆర్ఎం కు వినతిపత్రం అందజేసిన వారిలో ఉన్నారు.

యోగా పోటీలకు ఆశ్రమ పాఠశాల విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర - రాజంపేట: రాజంపేట మండల గిరిజన ఆశ్రమ పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న యం. సాయి కుమార్ నాయక్ అనే విద్యార్థి ఈనెల 12వ తేదీన కడప డి.ఎస్.ఎ స్టేడియంలో జరిగినటువంటి యోగ ఎంపికలలో మంచి ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి అండర్ 17యోగా పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించినటువంటి అభినందన సభలో విద్యార్థి సాయికుమార్ నాయక్ మరియు విద్యార్థికి తర్ఫీదు ఇచ్చినటువంటి పిఈటి సుశీలను, ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్ రవికుమార్ మరియు పాఠశాల సిబ్బంది అభినందించడం జరిగింది. రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా మంచి ప్రతిభ కనపరచాలని హెచ్ఎం రవికుమార్ విద్యార్థిని ఆశీర్వదించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-రాజంపేట : డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని., ఇందుకు సంబంధిత వార్డులలోని అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా మలేరియా మరియు డివిజన్ సబ్ యూనిట్ అధికారి వేణుగోపాల్ మరియు మునిసిపల్ కమిషనర్ జనార్దన్ రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం పురపాలక కార్యాలయంలో మునిసిపల్ పరిధిలోని వార్డు శానిటేషన్ మరియు ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు, వార్డు ఆరోగ్య కార్యదర్శిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ 29వ వార్డులో అంటువ్యాధులు '0' శాతానికి వచ్చే విధంగా కృషిచేసిన శానిటేషన్, వార్డ్ ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు., వార్డు ఆరోగ్య కార్యదర్శులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ పి.శేషఫణి, అసిస్టెంట్ ఇంజనీరు జి.మల్లేషుడు,యూనిట్ అధికారి ఎస్.ఎస్ దాస్, వైద్యాధికారులు ఎస్.మస్తాని, అశోక్, చైతన్య, 13వ వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు, ఆరోగ్య కార్యదర్శులు పాల్గొన్నారు.